# AIIMS Bibinagar Organized Health Education for Adolescent Girls

## ఆరోగ్య విద్యపై అవగాహన పెంచుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ బాటియా

బొమ్మలరామారం, మార్చి 8 :మహిళలు ఆరోగ్య విద్యపై అవగాహన పెంచుకోవాలని బీబీనగర్ ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ బాటియా అన్నారు. మండలంలోని జలాల్‌పూర్ ఉన్నత పాఠశాలలో సోమవారం స్వచ్ఛభారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కౌమార బాలికలకు, అశా కార్యకర్తలకు అరోగ్యవిద్య -వ్యక్తిగత పరిశుభ్రత సానిటరీ నాప్కిన్‌ల వినియోగంపై సదస్సు నిర్వహించారు. ఆనంతరం నాప్కిన్లు పంపణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశంలో 68 శాతం గర్భిణులు రక్త హీనతతో బాధ పడుతున్నారని వీరికి సరైన పోషక పదార్థాలు అందకపోవడం ఈ సమస్యకు కారణమన్నారు. మహిళ్లలో 20 శాతం మంది కూడా శానిటరీ నాప్కిన్‌లు వినియోగించడం లేదని, దానితో పలు అనారోగ్య సమస్యల బారినపడుతున్నారన్నారు. కార్యక్రమంలో డాక్టర్ నీరజ్ ఆగర్వాల్, కర్నల్ అనంతరాం, నోడల్ అధికారి వినోద్, హెచ్ఎం నాగార్జున, సర్పంచ్ వెంకటేశ్, ఎంపీటీసీ నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

**News source** : NavaTelangana Epaper

# పౌష్టికాహార లోపంతోనే రక్తహీనత



**కేక్ కట్ చేస్తున్న వికాస్ భాటియా**

**బొమ్మలరామారం :** గర్భిణులు, మహిళలు, కౌమార దశ బాలికలు పౌష్టికాహార లోపంతోనే రక్తహీనత బారిన పడుతున్నారని బీబీనగర్ ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా తెలిపారు. మండలంలోని జలాల్‌పూర్ జెడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన అందరికీ విద్య, వ్యక్తిగత పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా విద్యార్థినులకు సానిటరీ నాప్కిన్‌లను అందజేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఎయిమ్స్ డిప్యూటీ కల్నల్ అనంతరావు, డాక్టర్ నీరజ్ అగర్వాల్, ఎంపీటీసీ నర్సింహులు, ప్రధానోపాధ్యాయుడు పెండెం నాగార్జున పాల్గొన్నారు.

**News source** : Sakshi